RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 01 పేజీలు: 12 ఆదివారం 15 జూన్ 2025

## కఠిన నిర్ణయాలు ఉన్న అభివృద్ధికి సహరిస్తాం

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని విషయాల్లో కఠిన నిర్ణయాలు తీసుకున్నా, సినీ పరిశ్రమ అభివృద్ధికి, ప్రోత్సాహానికి తోడ్పాటునందించటంతో పాటు, అందరికీ సముచిత స్థానం కల్పించడానికి ప్రయత్నిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.సినీ పరిశ్రమను ప్రోత్సహించడానికి అవార్డులను ప్రదానం చేయాలని దిల్‌రాజుగారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అందుకు ప్రభుత్వం తన వంతు కృషి చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డులను ప్రదానం చేశారుగద్దర్ కుటుంబానికి ఈ ప్రభుత్వం అండగా నిలబడుతుంది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారికి ఒక విజ్ఞప్తి హైదరాబాద్ పిల్లోడు రాహుల్ సిప్లిగంజ్‌ని పాతబస్తీ నుంచి ఆస్కార్ అవార్డు వరకూ రాణించాడు. అతన్ని అభినందించాలని, తగిన విధంగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా” అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.





## పండ్ల తోటలకూ రైతు భరోసా

ప్రజా గొంతుక డెస్క్ అన్నదాతలు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తోన్న రైతు భరోసా నిధుల విడుదలపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. జూన్ 25లోగా అన్నదాతల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.తుమ్మల మరో కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం పండ్ల తోటలు పెంచే వారికి కూడా రైతు భరోసా ఇచ్చే ఆలోచన చేస్తుందని తెలిపారు.




## తెలంగాణపై టీడీపీ ఫోకస్

ప్రజా గొంతుక డెస్క్ తెలుగుదేశం పార్టీ హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పుట్టిందని.. తెలంగాణపై కచ్చితంగా తమ ఫోకస్ ఉంటుందని ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చెప్పారు.టీడీపీని తెలంగాణలో విస్తరించే ఆలోచన ఉందా? అని ప్రశ్నించగా.. ‘తెలుగు జాతి అభివృద్ధి ధ్యేయంగా టీడీపీని స్థాపించాం.అదే సమయంలో ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనే ఆలోచన మొన్నటివరకు లేదు. రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత కొన్ని ఇబ్బందులు వచ్చినా.. పార్టీని ముందుకు తీసుకెళ్తున్నాం. భవిష్యత్తులో పరిస్థితులను బట్టి కార్యాచరణ రూపొందిస్తాం అన్నారు.





## రేవంత్ సర్కారుకు కవిత హెచ్చరిక



ప్రజా గొంతుక డెస్క్ బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఊరుకోబోమని రేవంత్ సర్కారును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలన్నారు.

## 16నా ఇంటర్ అడ్వాన్స్‌డ్ ఫలితాలు

ప్రజా గొంతుక డెస్క్ ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు ఈనెల 16వ తేదీన విడుదల చేయనుంది. సోమవారం మధ్యాహ్నం ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఓ ప్రకటనలో తెలిపారు.




## ఐసీసీ ట్రోఫీ విజేతగా దక్షిణాఫ్రికా..!

ప్రజా గొంతుక డెస్క్ అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. 27 ఏళ్లుగా కళ్లలో వొత్తులు వేసుకొని ఐసీసీ ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న దక్షిణాఫ్రికా కల ఎట్టకేలకు సాకారం అయింది.ఆస్ట్రేలియా గోడను బద్ధలు కొడుతూ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25) ఫైనల్లో సఫారీ జట్టు విజేతగా అవతరించింది. లార్డ్స్ మైదానంలో వేలాది ప్రేక్షకుల సమక్షంలో టెస్టు గద ను మురిపెంగా గుండెలకు హత్తుకుంది. ఆసీస్ నిర్దేశించిన 282 పరుగుల లక్ష్య ఛేదనలో ఎడెన్ మర్క్‌రమ్(136) చిరస్మరణీయ సెంచరీతో కదం తొక్కాడు. కెప్టెన్ తెంబ బవుమా(66) అద్భుత బ్యాటింగ్‌తో అలరించగా.. డేవిడ్ బెడింగమ్(21 నాటౌట్)జతగా మర్క్‌రమ్ జట్టును గెలుపు వాకిట నిలిపాడు. అయితే.. విజయానికి 6 పరుగులకు ముందు అతడు ఔటైనా.. కైలీ వెర్రిన్నే(7 నాటౌట్), బెడింగమ్ లాంఛనం పూర్తి చేయగా.. 5 వికెట్ల తేడాతో సఫారీ టీమ్ గెలుపొందింది. అంతే.. డబ్ల్యూటీసీలో కొత్త ఛాంపియన్ ఆవిర్భవించింది.



2

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం 15 జూన్ 2025



# గద్దర్ అవార్డులపై బీజేపీ ఘాటు స్పందన

అర్బన్ నక్సల్స్‌ను సంతృప్తిపర్చేందుకే ప్రభుత్వ నిర్ణయాలు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

తెలంగాణలో ఇటీవల ప్రకటించిన "గద్దర్" పేరిట సినీ పురస్కారాలపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. సోలంకీ శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు. అర్బన్ నక్సలైట్ భావజాలం కలిగిన వారిని సంతృప్తిపర్చడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విధమైన అవార్డులను ప్రవేశపెట్టిందని ఆయన విమర్శించారు. "తెలంగాణ సినీ కళాకారులకు సినిమా రంగానికి ఏమాత్రం సంబంధం లేని వ్యక్తి గద్దర్ పేరుతో అవార్డులు ఇవ్వడం సిగ్గుచేటు. ఇది సినిమా రంగాన్ని రాజకీయ అవసరాలకు వేదికగా వినియోగించడమే" అని ఆయన మండిపడ్డారు. తెలుగు సినీ ప్రముఖులు ఈ అవార్డుల విషయంలో పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. "రేపటి తరానికి ఈ గద్దర్ పేరు విశిష్టత ఏంటని వారు ప్రశ్నిస్తే, సమాధానం చెప్పలేని స్థితి ఉంటుంది" అన్నారు. రాహుల్ గాంధీ చెప్పాడని, రేపటికి యాకుబ్ మెమన్, అజ్మల్ కసబ్ లాంటి వారి పేర్లపై కూడా అవార్డులు ఇచ్చే పరిస్థితి రావచ్చని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.సోలంకీ శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. అవార్డుల పేరుతో రాజకీయ లక్ష్యాలను నెరవేర్చే ప్రయత్నం చేయడం అసమంజసమని హెచ్చరించారు.







# అంతర్జాతీయ రక్త దాతల దినోత్సవ శుభాకాంక్షలు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 14 జూన్ 2025.

ఆనాడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరు రావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో, కరోనా లాక్ డౌన్ తో రాష్ట్రంలో రక్తనిల్వలు తగ్గిపోవడంతో, ఆనాడు నేను నర్సంపేట శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు, రక్తదానం చేయాలంటూ నియోజకవర్గంలో పిలుపునివ్వగా ,ఆ పిలుపుకు యువత పెద్ద ఎత్తున స్పందించి 24 గంటల్లోనే 1005 యూనిట్ల రక్తాన్ని రక్త దాతల ద్వారా సేకరించాం. అలాగే 5610 యూనిట్ల రక్తాన్ని ఇవ్వడానికి దాతలు నమోదు చేసుకున్నారు.ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరోసారి పెద్ది సుదర్శన్ రెడ్డి రక్తదాతలందరికీ అంతర్జాతీయ రక్త దాతల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్న ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 – సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్.నాయక్ నగర్ లోని బాడ్మింటన్ ఇండోర్ షటిల్ కోర్ట్ నందు ఏస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న బాడ్మింటన్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభింపచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ఎస్.ఆర్. నాయక్ నగర్, అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్ కాలనీల కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని పల్లె గ్రామాల్లో ఇసుక రీచ్ ల చిచ్చు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





చర్ల మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు ఇసుక ర్యాంపులు డి సిల్టింగ్ పేరుతో ఆదివాసీ మహిళా సొసైటీ ఇసుక ర్యాంపులు ప్రభుత్వం జిల్లా అధికారులు ఆదేశాలతో ఇవ్వడం జరిగింది.అందులో భాగంగా కొయ్యూరు గ్రామం పేరుతో సారలమ్మ ఆదివాసీ మహిళా ఇసుక సొసైటీ 2021 సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది, చీమలపాడు గ్రామం సిరాజు ఆదివాసీ మహిళా ఇసుక సొసైటీ 2024 సంవత్సరంలో ఏర్పాటు చెయ్యడం జరిగింది. చీమలపాడు ఇసుక సొసైటీ పరిధిలో సుందరయ్య కాలనీ గ్రామాల ప్రజలకి సంబందించిన ఇసుక ర్యాంపులో కొయ్యురు గ్రామనికి చెందిన వారిని సభ్యులుగా చేర్చిన వారిని తక్షణమే తొలగించి చీమలపాడు గ్రామ ఇసుక సొసైటీని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుక ర్యాంప్ పనులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటిడిఏ పిఓ, అధికారులనీ వేడుకుంటూ విజ్ఞప్తి చేస్తున్నామని చీమలపాడు గ్రామ ఇసుక సొసైటీ సభ్యులు,కమిటీ పేర్కొన్నారు. జిల్లా సహకార సొసైటీ అధికారులు వాస్తవాలు తెలుసుకొని చీమలపాడు ఇసుక సొసైటీకి సంబంధం లేని కొయ్యూరు గ్రామ సభ్యులని తొలగించాలని శనివారం నాడు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ఎంపీపీఎస్ దెందుకూరు హెచ్ డబ్ల్యునందుఘనంగా సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





నూతన విద్యాసంవత్సరం ప్రారంభ రోజులు పురస్కరించుకుని బడిబాట కార్యక్రమంలో భాగంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సామూహిక అక్షరభ్యాసం నిర్వహించాలని విద్యాశాఖ పిలుపునివ్వడంతో మధిర మండలం దెందుకూరుప్రాథమిక పాఠశాలఎస్సీ కాలనీ నందు పాఠశాలలో 1వ తరగతిలో చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం చేపట్టినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శ్యామలరావు పేర్కొన్నారు. మా పాఠశాలలో 65 మంది విద్యార్థులు చదువుతున్నారని ఈ సంవత్సరం కూడా బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి మా పాఠశాలకు విద్యార్థులను పంపించాలని కోరామని ఈ సంవత్సరం కూడా విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు జి సునీత బి నాగరాజు షేక్ మహమ్మద్ అంగన్వాడి టీచర్ లు పగిడిపల్లి సావిత్రి కృపమ్మ అంగన్వాడి ఆయా జ్యోతి స్కావి%శీ%జర్ ప్రమిల మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని దేవరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి మంజూరు పత్రాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.లబ్ధిదారులు వారి సొంత ఇంటి కల నెరవేరుతున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి,ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,మండల నాయకులు,కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని డిమాండ్

యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.చత్రు నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన అనుభవ్ గుప్తాపై కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. శనివారం అచ్చంపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.చత్రు నాయక్ తెలిపారు. ఈ ఫిర్యాదు ఇండియన్ యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ రూపేష్ సింగ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. వంశీకృష్ణ ఆదేశాల మేరకు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.చత్రు నాయక్ మాట్లాడుతూ, "దేశానికి ప్రాణాలు అర్పించిన కుటుంబాన్ని, వారి మతాన్ని, కులాన్ని, జాతిని టార్గెట్ చేస్తూ అవాకులు చెవాకులు మాట్లాడడం తీవ్రంగా ఖండించదగిన విషయం. ఈ నేషనల్ బిల్డింగ్ తమ జీవితాలను అర్పించిన కుటుంబంపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మేము నిశ్చలంగా ఉండం," అన్నారు.రాహుల్ గాంధీకి దేశవ్యాప్తంగా వస్తున్న ప్రజాభిమానాన్ని ఓర్వుగా తట్టుకోలేని బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. తక్షణమే మన్ననలు కోరకపోతే, న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్, మున్సిపల్ కౌన్సిలర్ గౌరీ శంకర్, యువజన నాయకులు లక్ష్మణ్, పవన్, ఖాదర్, రఫీ, కృష్ణ రాజగోపాల్, జబ్బు వెంకటేష్, బలరాం, శ్రీను నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# క్యూబా విప్లవ సేనాని చేగువేరా 97వ జయంతి ఘనంగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-





క్యూబా విప్లవ సేనాని, అంతర్జాతీయ విప్లవ ప్రేరణకు మారు పేరైన ఎర్నెస్టో 'చే' గువేరా 97వ జయంతిని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని అమరవీరుల స్మారక స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పెర్ముల గోపాల్, పార్టీ నాయకుడు ఎస్. మల్లేష్ ప్రసంగిస్తూ 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా, అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాలకు సింహస్వప్నంగా నిలిచారని తెలిపారు. సామాజిక సమానత్వం, పీడితుల విముక్తి కోసం ఆయుధాన్ని ఎత్తి పోరాడిన గొప్ప విప్లవకారుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని వారు పేర్కొన్నారు. 1951–52 మధ్యకాలంలో చేగువేరా తన మిత్రుడు ఆల్బర్టో గ్రనాడోతో కలిసి లాటిన్ అమెరికా దేశాల్లో చేసిన మోటార్ సైకిల్ యాత్ర ఆయనలో సామాజిక చైతన్యాన్ని రెచ్చగొట్టిందని వివరించారు. ఆ పర్యటనలో ప్రజలు ఎదుర్కొంటున్న గుండె చెదిలే వాస్తవాలను చూసిన చేగువేరా, వలసవాదం, సామ్రాజ్యవాదం వల్లే ఈ పరిస్థితులు వచ్చాయని గ్రహించారని చెప్పారు. చివరికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలని నిర్ణయించుకుని క్యూబా విప్లవానికి చురుగ్గా తోడ్పడ్డారని, తరువాత బొలివియాలోని గరిల్లా పోరాటాల్లో పాల్గొన్న సమయంలో అమెరికా మద్దతుతో ఆయన హత్య చేయబడ్డారని వివరించారు. కానీ, చేగువేరా మరణించినా ఆయన పోరాట స్ఫూర్తి మాత్రం పీడితులకు పదునైన ఆయుధంగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పరంధాములు, ఆటో కార్మికులు హరి సింగ్, వెంకటేష్, జగన్, అశోక్, మస్తాక్, ఖాజా భాయ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# శీర్షిక:అంతర్జాతీయ పితృ దినోత్సవశుభాకాంక్షలు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



జీవితంలో ఎన్ని ఆటుపోట్లుఎదురైనా
ఎన్ని తుపానులు వచ్చిన రక్షణ కవచమై
నిలిచి ప్రేమను పంచుతు...
బ్రతుకర్థం చెప్పిన భగవంతుడు నాన్న ..!
గెలిచినప్పుడు పదిమందికి ఆనందంగా
చెప్పుకునే వ్యక్తి, ఓడినప్పుడు భుజంపై
తట్టి గెలుస్తావులే అని దగ్గరకి
తీసుకుని హత్తుకునే వ్యక్తి నాన్న..!
ఓ ఆప్యా యత, ఓ భరోసా, ఓ త్యాగం నాన్న..!
తొలి గురువు, స్నేహితుడు, మార్గదర్శి నాన్న..!
తానే బొమ్మయి ఆడించే వ్యక్తి నాన్న..!
సరైన మార్గంలో పయనింప చేస్తూ
గమ్యా న్ని పరిచయం చేసిన వ్యక్తి నాన్న..!

నాన్న నాతో లేకపోయినా ఆయన జ్ఞాపకాలను మధురమైన స్మృతులుగా మలచుకున్న....
మీ ప్రేమ నా కలలకు ఇంధనంలా పనిచేస్తుంది
నాన్న మీకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని.
అంతర్జాతీయ పితృ దినోత్సవ శుభాకాంక్షలతో..
రచన.మంజుల పత్తిపాటి .
మాజీ డ్కెరెక్టర్
వ్యవసాయ మార్కెట్ కమిటీ .,
తెలంగాణ రాష్ట్రం.
చరవాణి 9347042218



# ఆర్కే పి సబ్ స్టేషన్ లో ఎన్ 1 ఎన్ 2 విధానాన్ని వెంటనే రద్దుచేయాలి హెచ్ఎంఎస్ డిమాండ్.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

రామకృష్ణాపూర్ శనివారం హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు జే.శ్రీనివాస్ సెంట్రల్ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సబ్స్టేషన్లో ఆదివారం నైట్ షిఫ్టులో అలాగే పి.హెచ్.డి. తదితర పనిదినాలలో అలాగే ఇతర పనిదినాలలో విధ్యుత్ సబ్ స్టేషన్లలో హెల్పర్లను ఇవ్వడంలేదు. ఇది డి జి ఎం ఎస్ విధానానికి వ్యతిరేకం. వెంటనే ప్రతీపనిదినాలలో హెల్పర్లను ఇవ్వాలనిరాత్రివేలల్లో ఏదైనా ప్రమాదం జరిగితే ఆ టెక్నీషియన్ కు దిక్కెవరని , రక్షణెక్కడిదని ఇంతకముందు అంతా సజావుగానే ఉండేదని కోవిడ్ కారణంగా 2021 నుండి మనుషులు దూరంగా ఉండాల్సిన ధృష్ట్యా అప్పుడు తీసివేయడం జరిగింది. ఇప్పుడు యథాతథంగా అన్ని సబ్ స్టేషన్స్ డిపార్ట్మెంట్ లలో హెల్పర్లను నియమించాలనికోవిడ్ సమయంలో సింగరేణి సంస్థ ఎన్ -1 %ఛ% ఎన్ 2 అనే నిబంధన అప్పటి పరిస్థితుల ధృష్ట్యా అమలుపరిచిందని ఇప్పుడు పరిస్థితులు అన్నీ చక్కబడ్డాయి కాబట్టి వెంటనే ఆ ఎన్ -1 %ఛ% ఎన్ 2 సిస్టాన్ని అంటే ప్లేడేలలో అత్యవసర సిబ్బందికి నెలకు ఒక ప్లేడేను అలాగే పి.హెచ్.డి. లలో సంవత్సరంలో సగం పి.హెచ్.డి.లను తీసివేసే విధానాన్ని తొలగించాలని కోవిడ్ పోయి చాలారోజులైంది పరిస్థితులు చక్కబడ్డాయి కాబట్టి కార్మికుల ఆర్థిక పురోగతిని దృష్టిలో గతంలోలాగే యధావిధి పద్ధతిని కొనసాగించాలని హెచ్ఎంఎస్ తరపున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీనివాసరెడ్డి , చొప్పరి రామస్వామి , అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుకుందాంమంచినీళ్లశ్రీనివాస్

మేడిపల్లి మండలం 13 జూన్ 2025



ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జూన్ 14వ తేదీన ప్రపంచ రక్త దాతల దినోత్సవం జరుపుకుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలియజేయడం కోసం సురక్షితమైన రక్తం యొక్క అవశ్యకతను తెలియజేయుటకు రక్తదాత నుండి సేకరించిన రక్తాన్ని భద్రత పరిచే విధానాన్ని మెరుగుపరచడం కోసం 2005లో బ్లడ్ గ్రూపులు కనుగొన్న కార్లు ల్యాండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టినరోజును జరుపుకుంటారని ఫైనాన్షియల్ అడ్వైజర్, విద్యావేత్త, జర్నలిస్టు మంచినీళ్ళ శ్రీనివాస్ తెలియజేయడం జరిగింది

# ఆదివాసుల హననం ఆపాలి

శాంతి చర్చలు జరపాలి మేడ్చల్ నియోజకవర్గం ప్రజా గొంతుకు ప్రతినిధి



13 జూన్ 2025 దమ్మాయిగూడ లోని బాలాజీ నగర్ క్రాంతి కళాబృందం వెంకటాచారి అన్న నిర్వహించిన “”ఆదివాసుల హననం ఆపాలి శాంతి చర్చలు జరపాలి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవ డాక్టర్ గద్దర్ వెన్నెలక్క విచ్చేసి మద్దతు తెలపడం జరిగినది.అలాగే%జూ% యాదగిరి అన్న, మోహన్ బైరాగి అన్న, సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ ముఖ్య కార్యకర్తలు, కవులు కళాకారులు , ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ మహిళ ఐక్యవేదిక స్టేట్ ప్రెసిడెంట్ సట్ల అంజలి, పోత సునిత అక్కతదితరులు పాల్గొని మద్దతు తెలపడం జరిగింది..



# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం.

అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 14 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పోతుల బోగూడ గ్రామంలో పందుల శివకుమార్,అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఆ కుటుంబానికి వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పత్రాల పెంటగౌడ్, యువ నాయకుడు పత్రాల ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, గద్దె శ్రీకాంత్, మెట్టు బాబు, భాను గౌడ్, అంజి గౌడ్, పోచయ్య, కుశం, లక్ష్మణ్, స్వామి గౌడ్, వెంకటేష్, స్వామి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ తిమ్మప్ప స్వామి కి భక్తుల పూజలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 14 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల కేంద్రంలోని బడుగుల దేవుడు కోరిన కోరికలు తీర్చే ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అన్న దానం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తలంబ్రాలు రామకోటి కార్యాలయంలో తీసుకోగలరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణి జరుగుతుంది
సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు




భద్రాచల దేవస్థాన సీతారాముల కళ్యాన తలంబ్రాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణి జరుగుతుందన్నారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోటితో వడ్లను ఒలిచి భద్రాచల సీతారాముల కల్యానానికి అందించి రామభక్తిని చాటుకున్నారని పాల్గొన్న ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామన్నారు. తలంబ్రాలు అందని వారు ఎవరైనా ఉంటే గజ్వేల్ లోని రామకోటి కార్యాలయంలో తీసుకోవాలని కోరారు.

# మృతుడి మృతదేహానికి ఘన నివాళులు అర్పించిన బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 14:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన మ్యాదరి లక్ష్మీనారాయణ శనివారం రోజున అకాల మరణం చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు,బీసీ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్. బోను లింగం బిజిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొని భౌతికాయానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

# తపాలా కార్యాలయానికి నిధులు కేటాయించండి.

ఎంపీ కీ స్థానిక నాయకులు వినతి పత్రం అందజేత.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 14:

మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేటలో ఎన్నో సంవత్సరాలుగా అద్దె భవనంలో తపాలా కార్యాలయం కొనసాగుతుందని స్థానిక బిజెపి నాయకులు నూతన భవనం గురించి నారాయణ గారి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావును కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ తో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోండల్ రావు, వినోద్ కుమార్ గౌడిగూడెం ప్రభు,లు మాట్లాడుతూ మండల కేంద్రమైన శివంపేట మండల కేంద్రంలో తపాలా కార్యాలయం నిర్మాణానికి అవసరమైన కేంద్ర ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నదని చెప్పారు. మీ యొక్క, ఎంపీ జనరల్ ఫండ్ నుంచి నిధులు కేటాయించి, ఇక్కడ నూతన కార్యాలయం నిర్మిస్తే, కార్యాలయంలో సిబ్బంది కొరత తీరి, ప్రజలకు పోస్టల్ సేవలు మరింత సులభతరంగా మారుతాయి అని వారు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారని బీజేపీ నాయకులు తెలిపారు.



# ఈనెల 15 ఆదివారం కలుగొట్లకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాక...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 14 (ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండలం, కలుగొట్ల గ్రామానికి ఈనెల 15న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న కలుగొట్ల గ్రామంలో మహాత్మ జ్యోతి జ్యోతిరావు పూలే మరియు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా వచ్చుచున్నారు. ఇట్టి కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎమ్మార్పీఎస్, దాని అనుబంధ సంఘాల నాయకులు మరియు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.ఉద్యమాభివందనాలతో మాదిగ రిజర్వే షన్ పోరాట సమితిజోగులాంబ గద్వాల జిల్లా.

# సివిల్స్ కోచింగ్ దరఖాస్తు గడువు జూలై 8

మేడిపల్లి మండలం హైదరాబాద్, జూన్ 13 (ప్రజా గొంతుక ప్రతినిధి)



సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్ష 2026కు హాజరయ్యే అభ్యర్థులు కోచింగ్ కోసం జులై 8 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి సూచించారు. లిజులై 25 నుంచి 2026 ఏప్రిల్ 30వరకు 150 మంది అభ్యర్థులకు సైదాబాద్ టీజీ బీసీ స్టడీ సర్కిల్లో కోచింగ్ ఇస్తామన్నారు. అభ్యర్థులు సంబంధిత పత్రాలతో ఈ నెల 16నుంచి జులై 8వరకు సైదాబాద్, లక్ష్మినగర్ కాలనీ, రోడ్ నంబర్ 8లోని బీసీ స్టడీ సర్కిల్లో దరఖాస్తులు నేరుగా సమర్పించాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు ద్వారా దరఖాస్తులు అప్లోడ్ చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 040-24071178 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 15 జూన్ 2025

# ఇసుక ర్యాంపుల పేరుతో గొడవలు పెట్రేగిపోతున్నాయి. పాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో పూనెం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల మండలంలో ముఖ్యంగా కొయ్యూరు పంచాయతీ పరిధిలో గల ఇసుక ర్యాంపులలో రేజింగ్ కాంట్రాక్టర్ల అనాశిత ఆలోచనతో ఆదివాసి గ్రామాలలో ఆదివాసిలు రెండు గ్రూపులుగా విడిపోయి గొడవలు పెట్టుకునే పరిస్థితి దాపరిచిందని వీటన్నిటికీ మూల కారణం బడా ఇసుక కాంట్రాక్టర్లు మితి మీరిన రాజకీయ జోక్యం తో ఆదివాసులు చిన్న భిన్నం అవుతున్నారని ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంత గోదావరి పరివాహక ప్రాంతాలైన బూర్గంపాడు నుండి ఏటూరు నగరం వరకు భద్రాచలం నుండి పేరూరు వరకు ఉన్నటువంటి ఇసుక ర్యాంపులలో బినామీ కాంట్రాక్టర్లతో ఆదివాసుల సహజ ఇసుక వనరులను పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. పట్టాలు కడితే ఆదివాసీలు కోటీశ్వరులు అవుతున్నారని వస్తున్న వార్తల్లో నిజం లేదని. గడిచిన పది సంవత్సరాలు కాలంలో ఇసుక ర్యాంపులు నడిపాయి అందులో ఎంతమంది కోటీశ్వరులు అయ్యారు వారి యొక్క బ్యాంక్ బ్యాలెన్స్ ఇంటి స్థితిగతులను పరిశీలించాలని సూచించారు. రోజువారి అవసరాల కోసం పనిచేసిన వచ్చే డబ్బులను చూసి కోటీశ్వరులు అయ్యారని చెప్పడంలో నిజం లేదని సూటిగా ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్నటువంటి ఆదివాసి గ్రామాలలో ఇసుక ర్యాంపుల పేరుతో బంధుత్వాలను చూడకుండా గొడవలు జరుగుతున్నాయని దీనంతటి కారణం కొంతమంది స్వార్థపరుల ఆలోచనతో ఇలాంటి గొడవలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇర్ప ప్రకాష్ సోడి సురేష్. ఎలగల చందర్రావు. ముత్తవరపు జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

ప్రజా గొంతుక
కుత్బుల్లాపూర్



నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ కాకతీయ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ శనివారం అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గండిమైసమ్మ – బాచుపల్లి ప్రధాన రహదారిలో డాక్టర్ రెడ్డీస్ వద్ద సిగ్నల్ ఏర్పాటుచేయాలని, అదే విధంగా కాలనీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు పనులు, పార్కులను అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోజు రోజుకు వెలుస్తున్న కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పరుస్తున్నామని, రానున్న రోజుల్లో కాకతీయ నగర్ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తానని అన్నారు. ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, మేనేజర్ పవన్, డీఈ వసంత, మేనేజర్ జై రాజ్, శానిటేషన్ ఇంచార్జ్ సుకృత రెడ్డి, విద్యుత్ ఏఈ శశిదర్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు పైడి మాధవి, బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు సాంబ శివ రెడ్డి, స్వామి, వైయస్ , ప్రవీణ్, అనిల్, సతీష్ రెడ్డి, ప్రదీప్, బొబ్బ శ్రీనూ, బిక్షపతి, మేకల మధుసూదన్, దుసకంటి వెంకటేష్, విద్య సాగర్, జలగం చంద్రయ్య, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, కాకతీయ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్, ఉపాధ్యక్షుకు రాజేంద్ర, ప్రధాన కార్యదర్శి వినోద్, కోశాధికారి దశరథ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రతి ఒక్కరికి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




మంచిర్యాల జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాధికారి ఎ. పురుషోత్తం నాయక్, జిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి సి.సి.లు, ఎ.పి.ఎం.లు, ఆపరేటర్లతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం ద్వారా జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. జిల్లాలో 15 సం?లపై బడిన 1 లక్షా 20 వేల మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని, కార్యక్రమం మొదటి విడతలో భాగంగా 30 వేల 600 మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని కాసిపేట మండలాన్ని ఎంపిక చేసి 100 శాతం అక్షరాస్యత మండలంగా మార్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ యాప్ ద్వారా ఈ నెల 20వ తేదీ లోగా నిరక్షరాస్యుల వివరాలను నమోదు చేయాలని, అక్షరాస్యులుగా మారిన వారికి ధృవీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. వయోజనులు చదువుకున్నట్లయితే పిల్లలకు విద్య అభ్యసించేందుకు ఆసక్తి పెరుగుతుందని, రైసింగ్ తెలంగాణ 2047లో భాగంగా న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, లక్ష్యాలను 100 శాతం సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్య బోధనలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లు ఉల్లాస్ యాప్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఆ దిశగా సెర్ఫ్, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి అక్షరాస్యుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.
ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి మంజూరు పత్రాలు అందజేత.
మండల ఎస్టీ. సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం కుసుమ సముద్రం పరిధిలని గోరిగడ్డ తండా, అంతిగాని కుంట తండలలో డిసిసి అధ్యక్షులు, పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా మండల ఎస్టీ. సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, విలేజ్ సెక్రటరీ, హౌసింగ్ ఏఈ, లాలు, అంబిదాస్, గణేష్, దేవ్ సింగ్, గోవర్ధన్, పాండు, చిన్న, పెండ్యాల హర్య, చందర్, పవన్ కుమార్, పాండు, గోరిగడ్డ తండ, అంతిగాని కుంట తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రూ.10000/- ఆర్థిక సహాయం అందజేత

– అందజేసిన కందిమల్ల గోపాల్ రెడ్డియాదాద్రి భువనగిరి జూన్ 14 ప్రజా గొంతుక ప్రతినిధి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని. రామన్నపేట




మండలంలోని నీర్నెంల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సుర్వి స్వామి(వాటర్ ప్లాంట్) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించి అనంతర రూ. 10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ, మండల నాయకులు చల్ల సత్య ప్రకాష్, మాజీ వార్డ్ నెంబర్ నాగటి మహేష్, యువజన నాయకులు సుర్వి శివ కుమార్, చిప్పలపల్లి రామచంద్రం, బెల్లం సత్తయ్య, ముత్యాల శివ, చల్లా ఆనంద్, చల్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతులమీదుగా "వావ్ కిడ్స్ పెబ్బల్" ప్లే స్కూల్ ప్రారంభం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి కాంతి నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన వావ్ కిడ్స్ పెబ్బల్ ప్లే స్కూల్ ను శనివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పిల్లలు విద్యను కష్టంగా కాకుండా ఆడుతూ పాడుతూ అభ్యసించేలా ప్లే స్కూళ్లు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమ్య, అడ్మిన్ ఇంచార్జ్ వరలక్ష్మి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు పైడి మాధవి, బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు సాంబ శివ రెడ్డి, స్వామి, వైయస్ , ప్రవీణ్, అనిల్, సతీష్ రెడ్డి, ప్రదీప్, బొబ్బ శ్రీనూ, బిక్షపతి, మేకల మధుసూదన్, దూసకంటి వెంకటేష్, విద్యా సాగర్, జల్గం చంద్రయ్య, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, ఇమ్మడి వేణు, తదితరులు పాల్గొన్నారు.




# బిఎస్పీ గద్వాల నియోజకవర్గం అధ్యక్షులుగాఎన్నికైనసందర్భంగా

బండారి యస్ రాజుకు ఘనంగా సన్మానం,
–స్వేరో మాజీ జిల్లా అధ్యక్షులు వేమన్న గారి ఆధ్వర్యంలో,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 14 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బండారి యస్ రాజు బహుజన సామాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు గా ఎన్నికైనందుకుగాను సన్నిహితులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సన్మానించి స్వీట్ పంచారు. బహుజన సిద్ధాంతాన్ని మహనీయుల ఆశయాలను సమాజానికి చెప్పి చైతన్యం చేసి దేశంలో 90 శాతం ఉన్న బహుజన పాలకులుగా మార్చి అసెంబ్లీ పార్లమెంటుకు పంపడమే లక్ష్యంగా గద్వాల నియోజకవర్గంలో పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో అభ్యర్థులను నిర్ణయించి వారి గెలుపు కృషి చేస్తామన్నారు. గద్వాల నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ ప్రతి గ్రామానికి తీసుకెలుతా మాన్నారు. ఈ కార్యక్రమంలో ,హెచ్ ఎమ్ నర్సింహులు, కార్తీక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# విజయవంతమైన జాతీయ మెగా లోకదాలత్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర కోర్టులో జరిగిన జాతీయ మెగా లోకాదాలత్ లో 529 కేసులు పరిష్కారం మధిర కోర్టులో సీనియర్ సివిల్ జడ్జ్ మరియు న్యాయ సేవా అధికార సంస్థ చైర్పర్సన్ శ్రీమతి ఎన్ ప్రశాంతి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో మధిర కోర్టు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దీప్తి వేముల అధ్యక్షతన జరిగిన బెంచ్ లో కేసులు పరిష్కారం అయ్యాయి వివరాలు ఇలా ఉన్నాయి మధిర ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో 289కేసులు పరిష్కారం కాగా 1,32,900జరిమానా విధించారు .అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో 240 కేసులు పరిష్కారం కాగా 3,86,800జరిమానా విధించారు ఈ సందర్భంగా న్యాయమూర్తి ముద్దాయిలకు విధించిన జరిమానాల్లో నుండి కొంత మొత్తాన్ని బాధితులకు అందేలాగా ఏర్పాటు చేశారు. ఈ విషయమై భాదితులు న్యాయవాదులు పోలీసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా మాట్లాడిన మధిర కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్ ప్రశాంతి మాట్లాడుతూ కక్షిదారులు క్షణికావేశంలో చేసినటువంటి నేరాలలో పునరాలోచన చేసి రాజీపడటం వల్ల ఇరుపక్షాలు న్యాయం పొందినట్టు అవుతుందని అనవసరపు పట్టింపులకు పోయి కేసులను జటిలం చేసుకోవద్దని ఉద్బోధించారు. ఈసందర్భంగా మాట్లాడిన ప్రధాన జూనియర్ సివిల్ జడ్జిశ్రీమతి దీప్తి వేముల మాట్లాడుతూ భాదితులు ముద్దాయిలు ఒక అవగాహనకి వచ్చి రాజీ పడినట్లయితే అది రాజమార్గం అవుతుందని రాజీ పడడం అంటే ఓడిపోవడం కాదని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా క్రిమినల్ కేసులలో విధించే జరిమానాలో కొంత మొత్తాన్ని బాధితులకు అందజేసే విధంగా అవార్డులు తయారుచేసి బాధితులకు అందజేయడం కొత్త వరవడని సృష్టించింది దీని వల్ల బాధితులకు ఎంతో కొంత న్యాయం చేసినట్లు అవుతుందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అండ్ ప్రశాంతి చేతుల మీద అవార్డులు కాపీలు అందజేశారు .ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం అబ్రహాం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు,ఏపీపీజే భద్రయ్య మధిర పట్టణ సిఐ రమేష్ ఎస్సై చంద్రశేఖర్ బ్యాంక్ అధికారులు పోలీస్ సిబ్బంది కోర్టు సిబ్బందితో పాటు న్యాయవాదులు గణనీయంగా పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల





తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ.మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా షాపులు, బేకరీలు మరియు టిఫిన్ సెంటర్లలో నిల్వ ఉంచిన పదార్థాలు మరియు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు శనివారం రోజున తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు మరియు టిఫిన్ సెంటర్లు లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ మరియు నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 8500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలిపారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్. డబ్ల్యూ.ఎం - 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుననీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్ మరియు బాలే అశోక్ లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది , హేమంత్ మరియు జవాన్లు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఒక్కసారి బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే...

.-కాంగ్రెస్ పార్టీ ఖతంమవుతుంది: రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్...-బిజెపి పార్టీ పాలించిన రాష్ట్రాలలో ఏ రాష్ట్రం దివాలా తీయలేదు...
-11 ఏళ్లలో ఏ ఒక్కరు నరేంద్ర మోడీ గారి ప్రభుత్వంల్లో అవినీతి పాల్పడలేదు... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 14 (ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డికె. బంగ్లా లో 11 సంవత్సరాల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఏర్పాటు చేసిన మేధావుల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ హాజరై మాట్లాడుతూ..బిజెపి పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రం దివాలా తీయలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్ లో అప్పులతో దివాలా తీసింది అని పక్క రాష్ట్రం కర్ణాటకలో ఇచ్చిన హామీలు అమలు చేయలేక రేపో, మాపో ప్రభుత్వం కూలిపోయే పరిస్థితిలో ఉందని అన్నారు.భారతదేశంలో క్రమశిక్షణ కలిగిన పార్టీ జనతా పార్టీ అని ప్రతి బిజెపి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు.భారతీయ జనతా పార్టీ ప్రతి పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ప్రధానమంత్రి స్వానిధి యోజన ద్వారా 68 లక్షలు పైగా ముద్ర లోన్లు మరియు ప్రధానమంత్రికి కిసాన్ సమాన్ నిధి ద్వారా 6000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశంలో నాలుగు కోట్ల పైగా ఇళ్ల నిర్మించి పేద ప్రజలకు ఇవ్వడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో డబల్ బెడ్ రూం ల పేరు మీద ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు..స్వచ్ఛ భారత్ కింద 12 కోట్ల పైగా మరుగు దొడ్లు నిర్మాణం చేయించడం జరిగిందని దేశంలో మారుమూల ప్రదేశానికి వెళ్ళిన సబ్సిడీతో కూడిన ఎరువులు విరివిగా దొరుకుతున్నాయని అన్నారు.సైన్యానికి సంబంధించిన సదుపాయాలు సమకూర్చడంలో నాలుగు చాలా ఇబ్బందికర పరిస్తితుల నుంచి మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రక్షణ రంగానికి అత్యధిక నిధులను కేటాయించి దేశ భద్రత పట్ల మోడీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత చిత్తశుద్ధిని మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రజలు చూశారని గుర్తు చేయడం జరిగింది..2014 అంతకుముందు భారత దేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థితిలో ఉన్న భారతదేశాన్ని నేడు ఇటీవల ప్రపంచంలో నాలుగవ ఆర్థిక వ్యవస్థగా అగ్రరాజ్యాలు సరసన చేర్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అనంతరంప్రధానమంత్రి 11 ఏళ్ల పాలనలో ఏ ఏఅభివృద్ధి కార్యక్రమాలు చేశారో ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ కార్యక్రమాన్ని ప్రారంభించి వీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్ధా రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర ఓబీసి మోర్చా ఉపాధ్యాయుడు సురేందర్ యాదవ్,రాష్ట్ర ఒబిసి మోర్చా కోశాధికారి ఆకార రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్,అల్లంపూర్ రాజగోపాల్ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్ తదితరులు హాజరయ్యారు.

# మంత్రి వివేక్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



రాష్ట్ర కార్మిక ,మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అంబేద్కర్ సంఘ, కాంగ్రెస్ నాయకులు ఆయనను హైదరాబాదులోని వారి నివాసంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి మునుముందు రోజుల్లో మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి జిల్లాలో ఇద్దరు దళిత ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వడాన్ని హర్షిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జాతీయ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు .ఇద్దరు మంత్రులు దళితుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను మంత్రి వివేక్ తో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, ఇంద్రాల హరీష్, బత్తుల నరేష్, ఉయ్యాల శోభన్, సిరికొండ రాములు, బలిజ సంతోష్ కుమార్, గురు మంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, పసుల సాయి తదితరులు ఉన్నారు.

# మిర్చి కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించనున్న మార్కెట్ కమిటీ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ది:16/06/2025 సోమవారం ఉదయం 09-00 గంటలకు మధిర మార్కెట్ యార్డు నందు మిర్చి కొనుగోళ్ళ కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో ప్రారంభించబడుతుంది.కావున యావన్మంది రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటూ ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు.ఈ సంవత్సరం రబి ధాన్యాన్ని ప్రభుత్వం తరపున స్వయం సహాయక సంఘాల ద్వారా మూడు మండలాల్లో 1035 మంది రైతులవద్ద 51207 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేసి సుమారు 12 కోట్ల రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడమైనది. ఇదే సందర్భంలో రైతులు పండించిన సన్నధాన్యాన్ని కొనుగోలు చేసి 500 రూపాయల బోనస్ ని కూడా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగినది. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కృషితో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడమైనది.ఇదే తరహాలో భవిష్యత్తులో మధిర మార్కెట్ ను అభివృద్ధి చేయడానికి స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క ద్వారా గౌరవ వ్యవసాయక శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరావు సహాయ సహకారాలతో మధిర మార్కెట్ను మరింత అభివృద్ధి చేస్తూ రైతులకు సేవ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# సర్జికల్ షాప్ ను ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు, మానాల మోహన్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణ జాన్సీ రోడ్డు లో కొత్తపల్లి రంజిత్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాజరాజేశ్వరి నూతన మెడికల్ అండ్ సర్జికల్ షాప్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తో కలిసి శనివారం ప్రారంభించారు ఈసందర్భంగా నిర్వాహకులు జువ్వాడి నర్సింగరావు మానాల మోహన్ రెడ్డి లను శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం14 జూన్2025

## బిఆర్ఎస్ నుండి బిజెపి పార్టీలోకి చేరిన మామిళ్ళ నర్సారెడ్డి.

సునీత లక్ష్మారెడ్డి కి సమీప బంధువు, ముఖ్య అనుచరుయుడు నర్సారెడ్డి. పేద ప్రజల గొంతుకనై ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తా ఎంపీ రఘునందన్ రావు. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 14:





మెదక్ జిల్లా. శివంపేట మండలం, పెద్ద గొట్టిముక్కుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళ నర్సారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డికి సమీప బంధువు, ముఖ్య అనుచరుడిగా చెప్పుకోవచ్చు.బిఆర్ఎస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ సునీత లక్ష్మారెడ్డి గెలుపునకై అహర్నిశలు కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనే నాయకులలో ఒకరు మామిళ్ళ నర్సారెడ్డి. కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల బిఆర్ఎస్ పార్టీని విడిచి భారతీయ జనతా పార్టీలో జిల్లా భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితుడై, నర్సారెడ్డి తన అనుచరులతో సుమారుగా 50 నుండి 100 మంది వరకు రఘునందన్ రావు సమక్షంలో పెద్ద గొట్టిముక్కుల గ్రామంలో బిజెపిలో చేరడం జరిగింది. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ఎంపీ నిధుల నుండి 10 లక్షల రూపాయలతో పాఠశాల ప్రహరీ గోడకు మంజూరు చేస్తానన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రధాన కూడలిల వద్ద సోలార్ ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామంలోని అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లకు త్వరలోనే ఎంపీ నిధుల ద్వారా నిధులను మంజూరు అయ్యే విధంగా చేస్తానన్నారు. ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. నాపై ఎన్ని కేసులు ఉన్నా కానీ అనునిత్యం కార్యకర్తలను కాపాడుకోవడానికి నల్లకోటు న్యాయవాదిగా ప్రజా గొంతుకనై కంటికి రెప్పలా, నాయకులను, కార్యకర్తలను  కాపాడుకుంటానన్నారు. గ్రామ యువకులను ఉద్దేశించి రఘునందన్ రావు మాట్లాడుతూ బాగా చదువుకొని, పెద్ద గొట్టుముక్కల గ్రామానికి, శివంపేట మండలానికి, నర్సాపూర్ నియోజకవర్గానికి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని యువతను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. గ్రామస్తులు ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించి అందులో ఉన్న విషయాన్ని సభాముఖంగా ప్రసంగించారు. దివ్యాంగులకు, వికలాంగులకు బ్యాటరీ సైకిల్ మోటార్లు గాని వీల్ చక్రాలు గాని, రెండు నెలల సమయంలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇప్పించడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో బిజెపిని పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక బీజేపీ నాయకులు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని కార్యకర్తలను,నాయకులను ఉద్దేశించి దిశా నిర్దేశం చేయడం జరిగింది. రేషన్ దుకాణాలలో బిజెపి ప్రభుత్వం రేషన్ బియ్యం ఇస్తుందని మరో మారు తెలపడం జరిగింది. పెద్దగొట్టుముక్కల తండా గిరిజన సోదరులు ఇచ్చిన వినతిపత్రం మేరకు భూ సమస్యల గురించి దగ్గరుండి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ట్రావెల్ కి సంబంధించినటువంటి ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు కృషి చేస్తానని రఘునందన్ రావు గిరిజన సోదరులకు హామీ ఇవ్వడం జరిగింది. నేటి సమాజంలో యువత, ప్రజలు చాలా చైతన్యవంతులని అన్నారు. నాకు ఇచ్చినటువంటి ఈ అవకాశానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిలర్ మెంబర్ కొండలరావు,జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,జిల్లా మాజీ అధ్యక్షులు మండల అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్, నారాయణరెడ్డి, నర్సాపూర్ కౌన్సిలర్ సంఘసాని సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బిక్షపతి, జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, శివంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, మరియు మండలంలోని గ్రామాల బిజెపి అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీలో పర్మిట్ రూంలో అడ్డగోలు వసూళ్లు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )నల్గొండ జిల్లా బ్యూరో :జూన్: 14

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలో పర్మిట్ రూంలో అడ్డగోలు వసూళ్లు స్టఫ్ కి వాటర్ గ్లాస్ కి కూడా ఒక గ్లాస్ 5 రూపాయలు దండుకుంటున్న వైనం రెండు రూపాయలు ఉన్న గ్లాస్ 5 రూపాయలు తీసుకుంటున్న పర్మిట్ రూమ్ వ్యాపారులు






## ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 14:

మెదక్ జిల్లా. శివంపేట మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి పెంటమ్మ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటున్నారు. ఆమెకు ప్రభుత్వం నుంచి మంజూరైన 75 వేల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని కుటుంబ సభ్యులకు నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి అందజేయడం జరిగింది. పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ పథకం బాసటగానిస్తుందని సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివంపేట మండల తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణా గౌడ్, చెన్నాపూర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మెటుపల్లిలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెటుపల్లి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగాసాగర్ మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు. కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు. కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ఆయన ప్రశంసించారు. ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ, మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రవీందర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రబెల్లి స్వర్ణను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



నగరంలోని 14 డివిజన్ కాంగ్రెస్ నాయకులు మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణను వారి నివాసంలో మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజలల్లో తీసుకువెళ్లాలని సోషల్ మీడియా ద్వారా ఎక్కువ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ హనుమకొండ వర్కింగ్ ప్రెసిడెంట్ పులిచేరి రాధాకృష్ణ,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్ ఏనుమాముల గ్రామ పార్టీ అధ్యక్షులు సౌరం చిన్ని,సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు,త్రికోవెల శీను,బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్ ఎస్సార్ నగర్ యూత్ అధ్యక్షుడు పల్లకొండ చందు,సౌరం ప్రభాకర్ సౌరం అభిలాష్,కోగిల సుధాకర్,కాశెట్టి కమలాకర్,దస్రు నాయక్ తోట శీను,ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏకాబ్రాచారి,తిరుపతి,ఎండి సంధాని,ఎండి యూసుఫ్ సంగారబోయిన  రాజు,ఎండి ఖాజా రేహాన్ తోట శ్రీను ఖాన్,వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు.



## కెవిపిఎస్ జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయండి : కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు......కొండేటి శ్రీను

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో :జూన్:14

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర మండల కేంద్రంలో ఈ నెల 22 23న కట్టంగూర్ మండల కేంద్రంలో జరిగే కేవీపీస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల కరపత్రాన్ని కెవిపిఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అయినా నేడు దళిత గిరిజనుల అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు వీరి హక్కుల సాధనకై నిరంతర పోరాటం తప్ప ఏ మార్గం లేదని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రధానంగా దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను హత్యలను వ్యతిరేకిస్తూ అంటరానితనం కుల వివక్షను అంతం చేసి అంతిమంగా కుల నిర్మూలన లక్ష్యంతో కేవీపీఎస్ పనిచేస్తుందని అన్నారు దళితులు ఆత్మగౌరవంతో బతకాలని కెవిపిఎస్ రాజులేని పోరాటాలు నిర్వహిస్తుంది ఈ నేపథ్యంలో ఈనెల 22,23 తేదీలలో కట్టంగూర్ మండల కేంద్రంలో జరిగే కెవిపిఎస్ నల్లగొండ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరినారు ఈ శిక్షణా తరగతులకు దళితులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున, దొరపల్లి మల్లయ్య, దుబ్బా పరమేష్, చుక్కా రమేష్, తరి రామకృష్ణ, ఊరే ప్రభాకర్, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కి ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి 14జూన్ 2025



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ గారిని సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ గారినివిచారించడం చట్ట వ్యతిరేకమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ,కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఆయన చెప్పారు. ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఆయన స్పష్టం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# 2వ జాతీయలో క్అదాలత్, లో 8195 కేసులు పరిష్కారం...

జిల్లాప్రధానన్యాయమూర్తి ఎన్. ప్రేమలత.
ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

సుప్రీంకోర్టుఆదేశాలమేరకు శనివారం గద్వాల కోర్టు ఆవరణలో జరిగిన జాతీయలోక్అదాలత్,లో8195కేసులుపరిష్కరించినట్లులోక్అదాలత్ న్యాయసేవఅధికారసంస్థచైర్మన్,జిల్లాన్యాయమూర్తి ఎన్.ప్రేమలత తెలిపారు.ఇందులోసివిల్ కేసులు 17 క్రిమినల్ కేసులు,బ్యాంక్,ప్రీలిటిగేషన్ కేసులు 4 మోటారు వాహన ప్రమాద కేసులు 2సైబర్,కేసులు10పరిష్కరించారు.కేసులనిమిత్తం కక్షిదారులు నుండి రూ.63,69,410 /- లు వసూలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తిమీడియాతోమాట్లాడుతూ,జాతీయలోక్అదాలత్,ద్వారా ఇరు వర్గాల వారు రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవచ్చు ననిఆమెఅన్నారు.ప్రశాంతంగా బతకడానికి ఇది మంచి అవకాశం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జిల్లా జడ్జి ఎస్.రవికుమార్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థసెక్రటరీవి.శ్రీనివాస్ అదనపు సీనియర్ సివిల్ జడ్జి టి.లక్ష్మి ప్రిన్సిపల్ జానియర్ సివిల్,జడ్జిఎన్.వి.హెచ్.పూజితమరియుఏ.పి.పి సంజనసైబర్,క్రైమ్,సీ.ఐ.రాజు,న్యాయవాదులు,ఎస్సైలు మరియు కోర్టుసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# జూలై 19, 20 తేదీల్లో మధిర లో సిపిఐ జిల్లా మహాసభలు””

ఆహ్వాన సంఘం అధ్యక్షునిగా కర్నాటి రాంమోహన్ రావు.....
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



సీపీఐ పార్టీ ఖమ్మంజిల్లా 23వ మహాసభలు జూలై 19, 20 తేదీల్లో మధిరలో జరగనున్నాయని సిపిఐ జిల్లా సహా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు.మహా సభ ల. ఆహ్వాన సంఘ సమావేశం శనివారం మధిర రిక్రియేషన్ క్లబ్లో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఆహ్వాన సంఘ సమావేశానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తో పాటు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మధిర ప్రాంత -నాయకులు, ప్రముఖ విద్యావేత్త కర్నాటి రాంమోహన్రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ 23వ మహాసభలు మధిరలో జరనున్న నేపథ్యంలో ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 20 మండలాలు ఖమ్మం కార్పోరేషన్, మూడు మున్సిపాలిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ 600 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరుకానున్నారన్నారు. దివంగత సిపిఐ నేత పోటు ప్రసాద్ నగర్ లో మహాసభలు జరుగుతాయని సురేష్ తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక ప్రత్యేకతను -సంతరించుకున్న మధిరలో మహాసభలు జరగడం విశేషమన్నారు. నల్లమల గిరిప్రసాద్, సర్దార్ జమలాపురం కేశవరావు వాసిరెడ్డి వెంకటపతి రావెళ్ల జానకి రామయ్య లాంటి అనేక మంది యోధులు ఈ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడారని సురేష్ గుర్తు చేశారు. అమరుల స్ఫూర్తితో మహాసభలను నిర్వహించుకుని మహాసభల్లో భవిష్యత్తు కార్యాచరణ నిర్దేశించుకుని ప్రజా సమస్యల -పరిష్కారం కోసం పోరాట కార్యాచరణ రూపొందించుకుంటామన్నారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా కర్నాటి రాంమోహన్రావు, ప్రధాన కార్యదర్శిగా బెజవాడ రవిబాబు ప్యాట్రన్గా మందడపు రాణి ఎంఎ రహీం బత్తినేని నీరజ, కోశాధికారి కొండలరావు ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఉపాధ్యక్షులుగా జమ్ముల జితేందర్రెడ్డి సహా 15 మందిని ప్రధాన కార్యదర్శులుగా మరో 15 మంది తో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి యర్రాబాబు ఏపూరి లత కొండపర్తి గోవిందరావు సిద్దినేని కర్ణకుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి మందడపు రాణి తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ ఎం డి ఆర్ ఫౌండేషన్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 14,



మరో అనాధకు ఎండీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌరవపూర్వకంగా అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.అమీన్పూర్ మండలం బీరంగూడలోని ఎంపీపీఎస్ స్కూల్ సమీపంలోని టిఫిన్ సెంటర్ వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆకస్మాత్తుగా కింద పడిపోయారు. అక్కడ ఉన్న స్థానికులు వెంటనే స్పందించి ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. పోలీసులు అన్ని మార్గాల ద్వారా ఆ వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినా, అతని ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు లేకపోవడంతో, చివరిసారి గౌరవంగా వీడ్కోలు చెప్పే బాధ్యతను ఎండీర్ ఫౌండేషన్ తన భుజాలపై వేసుకుంది. మానవత్వం శాస్వతం. ఎండీర్ ఫౌండేషన్ సేవా బాధ్యత అనాధలకు అంత్యక్రియలు సేవా బాధ్యత ప్రశంసనీయం అంటున్న పలువురు,

# అవినీతికి తావు లేకుండా అభివృద్ధి చేసి చూపెడుతా మినిస్టర్ వివేక్ వెంకటస్వామి

మొదటిసారి నియోజకవర్గానికి వచ్చిన మంత్రికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా శనివారం మంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి. కి ఇందారం, రసూలుపల్లి, జైపూర్, వద్ద బాణాసంచా కాల్చి డీజే సప్పుళ్లు, బ్యాండ్ బాజా, డ్యాన్సు లతో భారీ గజమాలతో సత్కరించినారు అనంతరం మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపూర్ మండల నాయకులు ఇంత ఘన స్వాగతం పలికినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఎక్కడ అవినీతికీ తావు లేకుండా అభివృద్ధి చేసి చూపెడతానని అక్రమఇసుక దందా బంద్ చేయాలని మీరు కోరుకున్నారో నేను బంద్ చేసి చూపించడం జరిగింది అనిఅందుకే ఇక్కడ నాకు మైనింగ్ మంత్రిగా ఇవ్వడం జరిగింది అని సీఎంరేవంత్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఆదేశాలు ఇచ్చారని ఇకనుండి అక్రమ ఇసుక రవాణా జరగదని ప్రజా పాలనలో ఎక్కడ కూడా అన్యాయంగా అరెస్ట్ చేయడం జరగదని గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారు అని మనం కక్ష సాధింపులు ఉండవని పేర్కొన్నారు నేను ప్రతీ గ్రామానికి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నాను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫ్రీ బస్, 500 లకే గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇస్తా అని మోసం చేసింది అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నానుప్రభుత్వం మనకు సన్న బియ్యం కూడా ఇవ్వడం జరుగుతుందినేను విద్య పైన దృష్టి పెట్టి సోమనపల్లి గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి పనులు జరుగుతున్నాయి ఎప్పుడూ మీతోనే ఉంటాను మీకోసమే పని చేస్తానని హామీ ఇస్తున్నాను. ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు. పాల్గొన్నారు

# బీదకుటుంబానికిబతుకుదెరువుని మిత్తం కిరాణా షాపు డబ్బాను

అందజేసినగద్వాలసోషల్ రెస్పాన్స్ బిలిటి టీం సభ్యులు.
ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లాగట్టుమండలంమాచర్ల,గ్రామానికిచెందినఆంజనేయులు తండ్రి పేరు శరణప్పఈయనకు భార్యఇద్దరుకుమారులు ఉన్నారు.మేస్త్రిపనిచేసుకుంటూజీవనంసాగిస్తున్ననేపథ్యంలో,అనారోగ్యపరిస్థితులవల్లమేస్త్రిపని చేయలేకపోవడంతో,చిన్నకిరాణాడబ్బానుపెట్టుకోవడంజరిగింది అది చెక్కడబ్బాకావడం తో అది కూడా చాలా కాలం క్రితం పెట్టడంవల్ల విరిగిపోయివర్షంవచ్చినప్పుడు తడిసిపోయి దాంట్లోఉన్నకిరాణంసరుకులకునష్టంజరుగుతుందని,తనకు,ఒకడబ్బానుకొత్తదిచేయించినట్లయితేచిన్నవ్యాపారం చేసుకుని తను కుటుంబాన్నిపోషించుకుంటానని మా సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్ ను రిక్వెస్ట్చేయడంతోఅశోక్ కుమార్ సారథ్యంలో టీం సభ్యులు అతనికి మా టీమ్ నుండి ఒక 8ఐ6సైజ్,గలకొత్త,కిరాణం షాప్ డబ్బాను రూ35,000/-రూపాయల విలువ గలది టీం సభ్యులచేతులమీదుగా అందజేయడంజరిగింది.ఈ కార్యక్రమంలోఆంజనేయులు,సంజీవకుమార్,బెంజావేను,నర్మద,అశోక్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించే స్థాయికి వస్తుంది.: కెఎల్ఆర్

సామాజిక న్యాయంగా పేద విద్యార్థులకు సైతం కార్పొరేట్ విద్య అందించాలి
.తుక్కుగూడ శ్లోకా స్కూల్ ప్రారంభోత్సవంలో కిచ్చెన్న ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో కేఎల్ఆర్ మాట్లాడుతూ....కార్పొరేట్ విద్యసంస్థల్లోనూ సామాజిక న్యాయం పాటించి పేద పిల్లలకు సైతం ఉచితంగా చదువు చెప్పాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.తుక్కుగూడ పట్టణంలో శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే గొప్పవ్యక్తులుగా మారేందుకు కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు.ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో మంచి ధృక్పథంతో ముందుకు సాగాలని నెగిటివ్ ఆలోచనలు చేయకుండా పాజిటివ్ థింకింగ్ చేయాలని కోరారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సైతం పిల్లలకు నువ్వు ఏదైనా సాధించగలవన్న ధైర్యం ఇవ్వాలని కేఎల్ఆర్ తెలిపారు.గొప్ప భారతదేశంగా మారి ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి మన విద్యార్థులు రావాలని కిచ్చెన్న ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 15 జూన్ 2025

# తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రం నిర్మించుకుందాం

కార్మిక ఉద్యమాన్ని కాపాడుకుందాం  గోశిక కరుణాకర్ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి

ప్రజా గొంటుక న్యూస్/చౌటుప్పల్




ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్మి కోద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యలపై అహర్నిశలు శ్రమించి, ప్రజా ఉద్యమంలో పెనవేసుకున్న జీవిత ప్రస్థానంలో తుది శ్వాస వరకు కొనసాగి కామ్రేడ్ గోపి భౌతికంగా దూరమయ్యారని అన్నారు. గోపి స్మారకార్థం ప్రజా గ్రంథాలయం, ఆడిటోరియం హాల్ ను భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్మించటానికి, అన్ని తరగతుల ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా రూపకల్పన చేస్తున్నామని, మంగళవారం రోజున సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ కమిటీ సమావేశంలో గోశిక కరుణాకర్ మాట్లాడారు. సిపిఎం పార్టీ ఒకవైపు ప్రజా పోరాటాలు చేస్తూనే సేవా కార్యక్రమాల ద్వారా ప్రజాదరణ పొందుతుందని అన్నారు. రాజకీయ విలువల కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం రాజకీయాలను మతాన్ని మిళితం చేస్తూ విభజన రాజకీయాలు చేయడం, దేశ పురోగమనానికి ఆటంకంగా మారుతున్నది. నానాటికి పెరుగుతున్న దారిద్యం, దోపిడి, నిరుద్యోగం, విష సంస్కృతి, అత్యాచారాలు, దేశంలో రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. కార్మిక, కర్షక ప్రజా ఉద్యమ నాయకుడు అమర జీవిత గోపి విజ్ఞాన కేంద్రం ప్రజా గ్రంథాలయం, ఆడిటోరియం నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేస్తూ కరపత్రం కమిటీ విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహా, బత్తుల దాసు, బాత రాజు దశరథ, ఉష్కాగుల శ్రీను, కందగట్ల ఆనంద్, భావనలపల్లి స్వామి, తూర్పునూరు మల్లేశం, చికూరు ఈ దయ, సిలువేరు జంగయ్య, ప్రకాష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నాణ్యమైన విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు - ఎంపీ రఘునందన్ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని తుక్కుగూడ టౌన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములులి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్లోక యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతించి సత్కరించారు. అనంతరం రఘునందన్ రావు మాట్లాడుతూ విద్యారంగం ద్వారా సమాజాభివృద్ధి సాధ్యమని పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలంటే నాణ్యమైన విద్య అవసరమని శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ఈ లక్ష్యానికి దోహద పడుతుంది అని తెలిపారు. శ్రీరాములు మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గానికి ఒక ప్రమాణిక విద్యాసంస్థగా శ్లోక స్కూల్ ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని..ఈ సందర్భంగా శ్లోక విద్యాసంస్థల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మరియు బిజెపి అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్, మాజీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, జాపాల సుధాకర్, రాజామౌని రాజు ముదిరాజ్, శివయ్య గౌడ్, బోధ యాదగిరి రెడ్డి, ఓబిసి మూర్చ రాష్ట్ర నాయకులు నీటు శ్రీశైలం గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, జిల్లా దిశ కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు బాలరాజ్, రవి నాయక్, దేవేందర్ నాయక్ మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు

కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సందీప్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్,( జూన్ 14)సూర్యాపేట:



అసెంబ్లీ ఎన్నికల లో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం ,కొత్త రేషన్ కార్డులు , రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలు అందిస్తూ పేదలకు అండగా ఉంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి, మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జీ రాం రెడ్డి దామోదర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పిల్లల మర్రి కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సందీప్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ చిత్తశుద్ధితో ప్రభుత్వం అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



# గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో మాజీ మంత్రి

గుడ్ మార్నింగ్ మణికొండ వందరోజుల సెలబ్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మణికొండ మున్సిపాలిటీ సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్, అల్కాపురి టౌన్ షిప్ లో జరిగిన గుడ్ మార్నింగ్ మణికొండ వందరోజుల సెలబ్రేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి, మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులకు గుడ్ మార్నింగ్ మణికొండ ప్రోగ్రామ్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం తో పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఇది చాలా మంచి కార్యక్రమము, ఇలాంటి కార్యక్రమాలు నిరంతర కొనసాగిస్తూ ప్రజలకు చేరువుగా ఉండాలని అన్నారు. అదేవిధంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేపడుతూ రాజేంద్రనగర్ ప్రజల పక్షాన నిలబడదామని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# నారాయణ ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి  విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి

బిబిఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శిలు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ఎలాంటి అనుమతులు లేకుండా నారాయణ ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాన్ని చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున చౌటుప్పల్ మండలంలోనినారాయణ ప్రవేట్ విద్యాసంస్థల్లో ఎలాంటి అనుమతులు లేకుండా స్కూల్లో బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్నారని, సెలవు రోజుల్లో స్కూలు నడుపుతున్నారని తెలుసుకొని స్కూల్లో ముందు ధర్నా చేయగా పోలీస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది ఈ సందర్భంగా దాసరి ప్రకాష్, తీగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఎలాంటి అనుమతులు లేకుండా పర్మిషన్ లేకుండా అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేసి వేలాది రూపాలు వసూలు చేస్తున్నారని, అనుమతులు లేకుండా నారాయణ స్కూల్లో నడుపుతున్నారని, విద్యా వ్యాపారాన్ని కొనసాగుతున్నారని, సెలవు రోజుల్లో పాఠశాలను నడుపుతున్నారని, విద్య అనేది సరుకుగా మారిందని విద్యను విద్య లాగే కాకుండా సరుకుగా మార్చుకొని వేలాదిరూపాలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేసి దోచుకుంటున్నారని ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ అనుమతి లేకుండా ప్రవేటు పాఠశాల నడుస్తున్న గాని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు తక్షణమే అధికారులు అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలను గుర్తింపు రద్దు చేయాలని,విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్ తేజ మండల నాయకులు నూనె రాము ,బక్క నందు ,రాకేష్,బన్నీ, జయంత్ ,సిద్దు ,ప్రశాంత్,శివ ,కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# బోయపల్లి సైదులు కు బర్త్ డే శుభాకాంక్షలు.. రేఖల ప్రభాకర్

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడ్..

గుర్రంపోడు గోస వినిపించే గొప్పలు చెప్పడానికి పంతం బోయపల్లి వారి సొంతం ఆంధ్రజ్యోతికి అక్షరాలు పంపిన కొప్పోలు వారసత్వ కీర్తిని సంయమనంతో సంధిస్తూసమాజం పోకడలను వివరిస్తూ సరియైన గమనాలను సహితికంగా విలువైన వనరులను సంరక్షిస్తూసాటివారిని మేల్కొల్పే సహనం ప్రజల నాడిని వివరించి ప్రజా గొంతుకకు పోస్తున్న పోరు బాటల పరిమళాలుపొందికైన ప్రజా సమస్యలు నిప్పులతో నినదించే నాణ్యమైన ప్రశ్నోత్తరాల పరంపర ఒరవడినిలాభ పేక్ష లేని లాయరు తత్వం ఒద్దికైనా మనస్తత్వం సొంతంవిలువైన నిబద్ధత కలిగిన జనాల నోట జర్నలిస్ట్ మాట జాగృతిని జాతి బాగుకై మోస్తున్న నా మిత్రుడు సైదులుకు సరియైన సమయాన అక్షరాలతో సరితూగలేని జన్మదిన శుభాకాంక్షలు!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



# దళిత రైతులతో కిచ్చెన్న భేటీ

రెవెన్యూ అధికారులతో మాట్లాడిన కాంగ్రెస్ నేత

ప్రభుత్వం దృష్టికి భూ సమస్యను తీసుకెళ్తా: కేఎల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ కార్యాలయంలో..కొంగరకుర్థు దళిత రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ కార్యాలయంలో కలిసి తమ గోడును కిచ్చెన్నకు వివరించారు.సర్వేనంబర్ 73లో 43ఎకరాల ప్రభుత్వ భూమిని దళితులు 7దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.అయితే 2009లో హౌసింగ్ బోర్డుకు ఈ భూమిని కేటాయించారని ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకునేందుకు రావటంతో రైతులు అవాక్కైయ్యారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. తమకు ఇచ్చే పరిహారం చెప్పకుండా భూమిని తీసుకోవద్దంటూ కేఎల్ఆర్ కు రైతులు, మహిళలు విజ్ఞప్తి చేశారు.కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తప్పుడు సర్వేనంబర్ తో అగ్రిమెంట్లు చేసుకోవటం జరిగిందని తమకు సంబంధం లేదని లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.ఈ సమస్యపై వెంటనే ఆర్డీవోతో మాట్లాడి... అన్ని వివరాలు తెలుసుకున్నారు కిచ్చెన్న.కొంగరకుర్థు రైతుల సమస్యను ప్రభుత్వం, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రావిర్యాల కాంగ్రెస్ నాయకులు సహా రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా గొంతుక కవిశీర్షిక

నాన్న నాన్న అంటే ఒక మాటల్లో చెప్పేది కాదు...నాన్న గురించి చెప్పడానికి నాన్న అనే రెండు అక్షరాలు సరిపోవు...ప్రపంచాన్ని మనకు పరిచయం చేసే గొప్ప మనసున్న వ్యక్తి మా నాన్న.. తన గుండెలపై ఆడించే వ్యక్తి నాన్న.నేను ఎన్నడు ఎరగని తొలి నేస్తం మా నాన్న..మాకు తొలి నడకలు నేర్పించిన మా సరిజోడు మా నాన్న.. నాన్న తన ప్రపంచాన్ని మరిచిపోయి మేమే తన ప్రపంచం అనుకోని మాతోనే ఉండి మమ్మల్ని ఒక మార్గంలో నడిపించిన వ్యక్తి మా నాన్న... ప్రపంచమంతా మాకు వ్యతిరేకంగా ఉన్న ఓడినప్పుడు మీకు నేనున్నానులే అని మాకు తన భుజం తట్టి ధైర్యం చెప్పే వ్యక్తి మా నాన్న, మేము గెలిచినప్పుడు పదిమందికి చెప్పుకొని ఆనందపడే ముఖ్యమైన ఒకే ఒక్క వ్యక్తి నాన్న.. మన ముఖంలోని చిరునవ్వును చూడడం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేస్తాడు నాన్న... మా నాన్నే మాకు దైవం మా నాన్నే మాకు ఆదర్శం... ఘంటసాల పెంటయ్య కూతురు ప్రణీత,కుమారుడు పార్థసారథి,కుల్కచర్ల మండలం,వికారాబాద్ జిల్లా.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చండీయాగమును విజయవంతం చేయండి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ.ఆదివారం నాడు కరీంనగర్ లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి మరియు ఉత్తర తెలంగాణ కన్వీనర్ అలియా ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ తపాలా లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము నందు జరుగు శ్రీశ్రీశ్రీ చండీ రుద్ర సహిత సుదర్శన నరసింహ స్వామి మహాయాగమును విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఈ రాష్ట్ర ప్రభుత్వము తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఈ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర ఉద్యమకారులంతా అన్ని కుల మతాల ఉద్యమకారులను కలుపుకొని గుళ్ళు మసీదులు చర్చిలలో పూజలు ప్రార్ధనలు నిర్వహించి గతంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి శాంతియుత ధర్నాలు పాదయాత్రలు చైతన్య యాత్రలు మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు మరియు ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డుల ద్వారా ఉత్తరాలు పంపి అన్ని జిల్లాల ద్వారా తమ యొక్క పోరాటాన్ని అలుపెరగకుండా ఉద్యమకారులు ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు అందులో భాగంగానే ఈ మహా చండీయాగాన్ని కరీంనగర్ లో నిర్వహిస్తున్నారని యాగం ద్వారా ఈ ప్రభుత్వం మేలుకోవాలని ఉద్యమకారుల కోరికలు నెరవేరాలని మరియు ఈనెల జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఉద్యమకారుల ఉసెత్తనందుకే తదుపరి కార్యక్రమాలను రాష్ట్ర కమిటీ ఆదేశానుసారము రాబోయే కాలంలో ఈ రాష్ట్రంలోని 33 జిల్లాలు 119 నియోజకవర్గాలలో జరగబోయె రాష్ట్ర కమిటీ విడుదల చేయనుందని అన్నారు.

# ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు తన్నీరు, సింగిరెడ్డి తదితర ప్రముఖులతో తెలంగాణభవన్ లో

ప్రజాగొంతుక/ హైదరాబాద్ /జూన్/ 14



ఆంధ్రప్రదేశ్ జల దోపిడీ కుట్రలపై మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శనివారం సాయంత్రం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు."బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీ కుట్రలు"అనే అంశంపై ఆర్థిక, సాగునీటి పారుదల, వైద్యారోగ్య శాఖల మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,చింత ప్రభాకర్,డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,పాడి కౌశిక్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు.అలాగే,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి,చంటి క్రాంతికిరణ్, డాక్టర్ మెతుకు ఆనంద్, గొంగిడి సునీత,బీఆర్ఎస్ నాయకులు వీ.దేవీప్రసాద్ రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్,తుల ఉమ,చిరుమల్ల రాకేష్,కోతి కిశోర్ గౌడ్, ఉపేంద్రాచారి,గెల్లు శ్రీనివాస్ యాదవ్,వై.సతీష్ రెడ్డి,సోమ భరత్ కుమార్,గోసుల శ్రీనివాస్ యాదవ్,ధర్మేందర్ రెడ్డి,మన్నె గోవర్ధన్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల కుశంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై కేసారం గ్రామ శాఖ అధ్యక్షులు ఢిల్లీ శేఖర్ రెడ్డి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పోలోజు భిక్షమాచారి మాజీ వార్డ్ మెంబర్ కాసుల బాధ నరసింహ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# యువ వైద్యుల మృతికి సామాజిక సేవకురాలు పద్మజా రెడ్డి సంతాపం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో బీ.జె. మెడికల్ కళాశాల విద్యార్థుల మృతిపట్ల ప్రముఖ సామాజిక సేవకురాలు పద్మజా రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన యువ వైద్యుల కుటుంబాలకు తన తీరని విచారం తెలియజేస్తున్నానని పద్మజా రెడ్డి పేర్కొన్నారు. “పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే నిష్ఠతో వైద్య విద్యను అభ్యసిస్తున్న వారు అకాల మరణానికి గురవడం హృదయాన్ని కలచివేస్తోంది,” అని ఆమె బాధతో తెలిపారు. ఈ సంఘటన పట్ల ఆమె తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, దివంగతులకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం సహనం కలగాలని ఆకాంక్షించారు.

# ఆరవ వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లో ఉన్న దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగామహిళలు కుంకుమార్చన ఘనంగా చేశారు.పాటి మీద ఆంజనేయస్వామి దేవాలయంలో శివాలయంలో బ్రహ్మోత్సవాలు శనివారం రోజు న ఘనంగా నిర్వహించారు. శివాలయం దాతలు సోమవారం సత్తయ్య వెంకటమ్మ కుమారులు సోమవరపు రమేష్ దీప్తి మరియు సోమవరపు సురేష్ సుష్మ దంపతులు శివలింగానికి పంచామృత అభిషేకాలు చేశారు. శివాలయం ఆరవ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్న ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు సన్న గళ్ళ నాగరాజు ప్రధాన కార్యదర్శి ఉడుగు రమేష్ గౌడ్ వైస్ చైర్మన్ బర్త్ డే శ్రీశైలం గౌడ్ మంచి కంటి భాస్కర్ గుప్తా కామిశెట్టి వెంకటేశం దీపరాజు చెవగొని మహేష్ గోషిక నరసింహ దాచేపల్లి శ్రీనివాస్ కామిశెట్టి చంద్రశేఖర్ మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు

# మావోయిస్టులతోశాంతి చర్చలు జరపాలి

ఈనెల 17న హైదరాబాదులో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి.

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




ఆపరేషన్ కగారి పేరుతో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్న హత్యాకాండను తక్షణమే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద ఈనెల 17 న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో దండకారణ్యం ప్రాంతంలో సాయిధ పోలీసులతోపాటు, కేంద్ర పార మిలటరీ సాయిదా బలగాలతో క్యాంపులు పెట్టి నిరంతరం కుంబింగ్ ఆపరేషన్లతో ఆదివాసీలను, మావోయిస్టులను అత్యంత క్రూరంగా హత్యాకాండ కొనసాగించడంను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికే 540 మంది పైగా సంవత్సరం కాలంలో రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా హత్యగావించారని అన్నారు. 2026 మార్చి 31 వరకు దేశంలో నక్సలైట్లు లేకుండా నిర్మూలిస్తామని డెడ్ లైన్ ప్రకటిస్తూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని అన్నారు. పాకిస్తాన్ తో శాంతి చర్చలు జరపడానికి సిద్ధపడిన మోడీ ప్రభుత్వం ఈ దేశంలో భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగి పోరాట లను కొనసాగిస్తున్న మావోయిస్టులతో ఎందుకు శాంతి చేతలు జరపరని ప్రశ్నించారు. దేశంలో సాయుధ ఘర్షణల్లో ఇరువైపులా కారణ నష్టం జరగకుండా నివారించాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందని తక్షణమే శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఈనెల 17న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాను లో పెద్ద సంఖ్యలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి, పి టి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరు సింహాద్రి, పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి రామలింగమ్మ, పిడిఎస్ యు జిల్లా నాయకులు మందడి శ్రీధర్, పి వై ఎల్ నాయకులు దూదిపాల ప్రవీణ్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపట్టాలి:

శేరిలింగంపల్లి ప్రతినిధి జూన్ 14(ప్రజాగొంతుక):

చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు త్వరలో నూతనంగా చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని కాలనీ వాసులు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎం ఎల్ ఏ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులు అతి త్వరలోనే పనులు చేపట్టబోతున్నామని , త్వరితగతిన పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చుట్టుపక్కల కాలనీ వాసులకు ,ప్రజలకు సాంత్వన చేకూరేల పనులు చేపట్టి ,ఎన్నో ఏండ్ల సమస్య తీరుతుందని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 15 జూన్ 2025

# సిఆర్పీఎఫ్ క్రీడా ఉత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం క్రీడా ఉత్సవాలు -2025ను ఛత్తీస్‌గఢ్ సెక్టార్ సిఆర్పీఎఫ్ తరపున 151 బెటాలియన్ నిర్వహిస్తోంది. సిజి సెక్టార్ ఐజి రాకేష్ అగర్వాల్ ( ఐపీఎస్) నేతృవం లో సూరజ్‌పాల్ వర్మ, డి ఐ జి ( ఓ పి ఎస్) కొంట అధ్వర్యం లో క్రీడా ఉత్సవాలు -2025ను 151 బిఎన్ సిఆర్పీఎఫ్ కమాండెంట్ రాజీవ్ కుమార్ అధికారికంగా ప్రారంభించారు. క్రీడా ఉత్సవాలు -2025 ప్రారంభోత్సవం సందర్భంగా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అజయ్ కుమార్,సెకండ్ కమాండ్ ఆఫీసర్ అయోధ్య సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ సుజిత్ కుమార్ సుమన్ 151 బెటాలియన్ గెజిటెడ్ అధికారులు, సబార్డినేట్ అధికారులు, స్థానిక పోలీసులు,సిఆర్పీఎఫ్ జవాన్లు మరియు సర్పంచ్, డిప్యూటీ సర్పంచ్,ముఖియా మరియు పమేడ్ యువ మంచ్, వివిధ గ్రామాల నుండి క్రీడా ఉత్సవాలు -2025 పోటీలో పాల్గొనే అన్ని జట్లు హాజరయ్యారు. నక్సల్ ప్రభావిత ప్రాంతంలో ఉన్న ప్రతిభావంతులైన యువతను క్రీడల ద్వారా అనుసంధానించడం వారిని క్రీడల కోసం ప్రేరేపించడం దీని ప్రధాన లక్ష్యం. ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో, ఛత్తీస్‌గఢ్ సెక్టార్‌లోని ప్రతి బెటాలియన్ ద్వారా ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లను ఎంపిక చేయడం ద్వారా జట్లు ఏర్పడ్డాయి. ఆ తరువాత, సెక్టార్ స్థాయిలో పోటీలో, రేంజ్ బీజాపూర్, రేంజ్ సుక్మా, రేంజ్ కొంటా నుండి రెండు జట్లు మరియు రేంజ్ దంతేవాడ మరియు జగదల్‌పూర్ నుండి ఒక జట్టు, మొత్తం 08 జట్లు, ఈ శ్రేణిలో విజేతలుగా నిలిచి ఆట చివరి దశకు చేరుకున్నాయి. ఈ పోటీని 151వ బెటాలియన్ పామెడ్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో 13/06/2025 నుండి 14/06/2025 వరకు నిర్వాయించబడ్డది.ఇందులో బాగంగా రెండు రోజులుగా జరిగిన ఫుట్‌బాల్ ఆటలో రేంజ్ బీజాపూర్ ఏ ఎఫ్ సి మరియు రేంజ్ సుక్మా ఫైనల్ కి చెరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ లో రేంజ్ సుక్మా 131 బెటాలియన్ విజేతగా నిలిచింది. విజేత గా నిలిచిన రేంజ్ సుక్మా 131 బెటాలియన్ 1,00,000/- మరియు ట్రోఫీ, రన్నరప్ గా ఉన్న రేంజ్ బీజాపూర్ 214 బెటాలియన్ 50,000/- మరియూ ట్రోఫీ, రెండవ రన్నరప్ గా దంతెవాడ 230 బెటాలియన్ 25,000/- మరియు ట్రోఫీ రాకేష్ అగర్వాల్ ( ఐపీఎస్),సి జి సెక్టార్ వారి చేతుల మధ్య ట్రోఫీ మరియు నగదు బహుమతి ప్రదానం చేసారు. అలాగే రాకేష్ అగర్వాల్ (ఐపీఎస్) సి జి సెక్టార్ మాట్లాడుతు గ్రామీణ యువత ప్రతిభను వెలికితీసేందుకు,యువత అవగాహనను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం సి ఆర్ పి ఎఫ్ క్రీడా ఉత్సవం నిర్వహిస్తారు.క్రీడల గురించి అవగాహన కల్పించడంలో గ్రామీణ యువతను జన జీవన స్రవంతి లో అనుసంధానించడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది.

# నేడు మెదక్ లో ముస్లిం యువతకు ఇంపాక్ట్ సదస్సు

## ప్రముఖ మోటివేషనిస్ట్ ల రాక

### రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, ప్రముఖ విద్యావేత్త మొహమ్మద్ అహ్మద్ ఖాన్ తో సెషన్స్ నిర్వహణ

ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి జూన్ 14)మెదక్:ముస్లిం యువతను విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రోత్సహించేందుకు మెదక్ పట్టణంలోని ఆజంపురాలో గల మైనార్టీ ఫంక్షన్ హాల్ లో ఇంపాక్ట్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నట్లు మెదక్ మిల్లి అసోసియేషన్ అధ్యక్షుడు ఉమర్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్, విద్యావేత్త డాక్టర్ రియాజ్, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ యువతకు ఇంపాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 4 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. పట్టణంలోని యువత భారీ ఎత్తున ఈ సదస్సుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే ఈనెల 5 న నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులకు నగదు పురస్కారాలతో సత్కరిస్తామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళా విద్య ప్రాముఖ్యతపై ప్రసంగించనున్నారు.

# శంకుస్థాపన ఐతే చేశారు గానీ పనులు ఎక్కడ సారు

పనులు ప్రారభించి పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆగదు

...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్




శేరిలింగంపల్లి, ప్రతినిధి జూన్ 14 (ప్రజాగొంతుక ): చందానగర్ డివిజన్, శ్రీదేవి థియేటర్ నుండి అమీన్పూర్ బంధంకొమ్ము వరకు కలిపే కనెక్టివిటీ రోడ్ 2018 లో శంకుస్థాపన చేసి దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించక పోవడం వల్ల రోజు ప్రజలు నరకయాతన చూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చుట్టుప్రక్కల కాలనీ వాసులు తెలియజేసిన నేపథ్యంలో రోడ్ పనులు తక్షణమే ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి అధ్యక్షతన, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, బీజేపీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్ 15/07/2018 లో 4 కోట్ల మంజూరు అయ్యి శంకుస్థాపన చేశారనీ గుర్తుచేస్తూ దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించడం చేతగాని ఎమ్మెల్యే అని ఎద్దేవా చేశారు, గతంలో పంచాయతీ ఉన్న సమయంలోనే ముంబై - నాగపూర్ హైవే కొరకు 150 ఫీట్ రేడియల్ రోడ్ ప్రపోజల్ ఉన్న రహదారి అని తెలియజేశారు, అసలు బిహెచ్‌ఎల్ నుండి వయా శ్రీదేవి థియేటర్ , అమీన్ పూర్ బంధం కొమ్ము వరకు జీహెచ్ఎంసీ 45 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇవికాక గత ప్రభుత్వంలో %ఖఖీ×ణజ% ద్వారా 17 కోట్లు, %వాణఖీ% ద్వారా 7 కోట్ల నిధులు, ద్వారా మంజూరు అవ్వగా పటాన్ చెరువు ఎమ్మెల్యే మాత్రం అమీన్పూర్ మున్సిపాలిటీ లో పనులు చేయించుకుంటున్నారు, కానీ మన దగ్గర 2 %ఎ౫% రోడ్ పనులు మాత్రం ప్రారంభం కాలేదని, ప్రతి రోజూ కొన్ని వేల సంఖ్యలో వాహనాలు, చుట్టూ ప్రక్కల దాదాపు 100 కాలనీల ప్రజలు తిరిగే ప్రాంతం కావడం వల్ల ప్రజలు ప్రతి రోజూ నరకం చూస్తున్నారని,ఇది ప్రభుత్వాల చేతకాని తనమా , ప్రజలు అధికారం ఇచ్చిన ఎమ్మెల్యే చేతగాని తనమా లేకా అధికారుల నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు,ఎమ్మెల్యే ఏమో అభివృద్ధి కోసం పార్టీలు మారతారని ,అప్పటి నుండి ఇప్పటి దాకా అభివృద్ధి కోసం అన్ని పార్టీలు మారారు కానీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు వెళ్లడం లేదని అన్నారు, తక్షణమే రోడ్ పనులు ప్రారంభించి పూర్తి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,లేని పక్షంలో రోడ్ పనులు ప్రారంభించే వరకు ప్రజల తరపున రాస్తారోకోలు , ధర్నాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు, మన ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు, రఘునందన్ రావు గారితో మాట్లాడి వారితో కలసి పర్యటించి వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, దీనిపై చుట్టుప్రక్కల కాలనీ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, కంటేస్టేడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మహిళా మోర్చ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు, చుట్టుప్రక్కల కాలనీల అధ్యక్షులు ,ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం



శేరిలింగంపల్లి ప్రతినిధి జూన్ 14 (ప్రజాగొంతుక ) : ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఆదర్శ నగర్ కాలనీ వెల్ఫేయిర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం వలన దాతలకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారి ప్రాణాన్ని కాపాడటం వల్ల ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. రక్తదానం చేయడం వలన శరీరంలో ఐరన్ శాతం క్రమబద్ధం చేయబడుతుందని, తద్వారా గుండెపోటు నుండిదూరంగా ఉంచుతుందన్నారు. కొలెస్ట్రాల్ తగ్గి కాన్సర్ వ్యాధి రాకుండా ఉండటానికి, కొత్తకణాల ఉత్పత్తి దోహదపడుతుందన్నారు. తద్వారా బిపి అదుపులో ఉంటుందని, క్యాలరీలు, కొవ్వు పదార్థాలు కరిగి శారీరక ధృడత్వం లభిస్తుందన్నారు. 20 నుండి 30 సార్లు రక్తదానం చేసిన 15 మంది రక్త దాతలను శాలువా జ్ఞాపిక తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, జి వి రావు, ప్రేమ్ సింగ్, బసవరాజు, కుర్రా మహేష్, సుధాకర్, బోయిని మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రామారావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ డివిజన్ నూతన కార్యవర్గ సభ్యులందరికీ నియామక ప్రతాలు అందజేసిన రవికుమార్



శేరిలింగంపల్లి, ప్రతినిధి జూన్ 14 (ప్రజాగొంతుక): మసీద్ బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మాదాపూర్ డివిజన్ ప్రభారి నాగ పరిమళ, కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో డివిజన్ నూతన కార్యవర్గంలో నియమితులైన వారందరికీ నియామక పత్రాలు రవికుమార్ యాదవ్ వారి చేతుల మీదుగా అందజేశారు. జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసే విధంగా పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కాలనీ సమస్యలపై, ప్రజా సమస్యలపై అధికార పార్టీని ఎప్పటికప్పుడు అభివృద్ధి విషయంలో నిలదీస్తూ, అందరూ సమిష్టిగా కలిసికట్టుగా పనిచేసి పార్టీకి సంబంధించిన కమిటీలను, శక్తి కేంద్ర ఇన్చార్జిలను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రవికుమార్ యాదవ్ సూచిస్తూ పదవులు పొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.జనరల్ సెక్రటరీ గా శివ యాదవ్, పవన్ కుమార్ గరికపాటి, ఉపాధ్యక్షులు భారతి, విజయరెడ్డి, సుమన్ నాయక్, నరసింహ యాదవ్,కార్యదర్శిగా శ్రీగిరి సత్యనారాయణ, రాగిణి రవికిరణ్, స్వప్న రెడ్డి, కోశాధికారిగా బాలునాయక్, కుర్మయ్య గార్లు నియమితులయ్యారు,ఈ కార్యక్రమంలో నియోజవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, శ్రీశైలం కురుమ, స్రవంతి, రాజేశ్వర్ రెడ్డి, యాదయ్య, ఆనంద్,మహేందర్ యాదవ్, సుమన్,రాము, ప్రసాద్,డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.